4. కణం, కణజాలం

వృక్ష, జంతు కణాల మధ్య వ్యత్యాసం

1. వృక్షకణంలో ఉండే కణాంగాలు?

జ. కణ కవచం, రిక్తికలు, ప్లాస్టిడ్‌లుత

2. వృక్షకణంలో ఉండని కణాంగం?

జ. సెంట్రియోల్

3. జంతు కణంలో మాత్రమే ఉండే కణాంగం?

జ. సెంట్రియోల్

కణ కవచం

4. కణం ప్లాస్మాపొర వెలుపల ఉన్న త్వచాన్ని ఏమంటారు?

జ. కణకవచం

5. ఉన్నతశ్రేణి మొక్కల్లో కణకవచం దేనితో నిర్మితమై ఉంటుంది?

జ. సెల్యులోజ్, హెమి సెల్యులోజ్, పెక్టిన్, లిగ్నిన్, సూబరిన్

6. మొక్కకు యాంత్రిక బలాన్ని చేకూర్చేది?

జ. కణ కవచం

7. కణాలు ఒకదానితో ఒకటి చిన్న చిన్న నాళాల ద్వారా సంబంధం కలిగి ఉంటాయి.ఆ నాళాలు ?

జ. ప్లాస్మా డెస్మాటా

రిక్తికలు

8. రిక్తికలు ఏ రసంతో నిండి ఉంటాయి?

జ. కణరసంతో

9. రిక్తికను అంటిపెట్టుకొని ఉండే పొరనేమంటారు?

జ. టోనోప్లాస్ట్

ప్లాస్టిడ్‌లు

10. మొక్క కణానికి వివిధ వర్ణాలను కలుగజేసే కణాంగాలు?

జ. ప్లాస్టిడ్‌లు

11. ప్లాస్టిడ్‌లు ఎన్ని రకాలు, అవి ఏవి?

జ. 3 అవి 1. శ్వేతవర్ణ ప్లాస్టిడ్‌లు లేదా ల్యూకోప్లాస్ట్‌లు

2. హరిత రేణువులు లేదా క్లోరోప్లాస్ట్‌లు

3. క్రోమోప్లాస్ట్‌లు

12. గుండ్రం లేదా కోడిగుడ్డు లేదా పుల్లల ఆకారంలో ఉండి ఆహారాన్ని నిలవ చేసే కణాంగాలు ?

జ. ల్యూకోప్లాస్ట్‌లు

13. మొక్కల్లో సూర్యరశ్మి సోకని వర్ణరహిత భాగాల్లో ఉండే ప్లాస్టిడ్‌లు ?

జ. ల్యూకోప్లాస్ట్‌లు

14. స్యూర్యరశ్మి సోకని పండ్లు, విత్తనాలు, వేర్లలో ఉండే ప్లాస్టిడ్‌లు?

జ. ల్యూకోప్లాస్ట్‌లు

15. క్లోరోఫిల్‌ను కలిగి ఉండే ప్లాస్టిడ్‌లు?

జ. క్లోరోప్లాస్ట్‌లు లేదా హరిత రేణువులు

16. కిరణజన్య సంయోగ క్రియకు ఉపయోగపడే కణాంగాలు?

జ. క్లోరోప్లాస్ట్‌లు

17. సౌరశక్తి నుంచి రసాయన శక్తిని ఉత్పత్తి చేసే కణాంగాలు?

జ. క్లోరోప్లాస్ట్‌లు

18. పండ్లు, పుష్పాల్లోని రంగులకు కారణమైన ప్లాస్టిడ్‌లు?

జ. క్రోమోప్లాస్ట్‌లు

సెంట్రియోల్‌లు

19. జంతు కణాల్లో మాత్రమే ఉండే కణాంగాలు?

జ. సెంట్రియోల్

20. సెంట్రియోల్‌లు ఎందుకు ఉపయోగపడుతాయి?

జ. కణవిభజనకు

21. కేంద్రకంపై ఉండే రెండు సెంట్రియోల్‌లను కలిపి ఏమంటారు?

జ. సెంట్రోసోమ్

22. బ్యాక్టీరియా కణకవచంలో ఏ పదార్థం ఉండదు?

జ. సెల్యులోజ్

23. వృక్ష కణాల్లో డిఎన్‌ఏ ఎక్కడ ఉంటుంది?

జ. హరితరేణువు, కేంద్రకం

24. సూబరిన్ అనే పదార్థం దేనిలో ఉంటుంది?

జ. కణకవచం